నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

బుధవారం 27 డిసెంబర్ 2023
WEDNESDAY, DECEMBER 27, 2023

SANGAREDDY

పేజీలు : 8
PAGES




సంగారెడ్డి ప్రభుత్వ దవాఖానలో కరోనా టెస్ట్ చేస్తున్న వైద్యసిబ్బంది

# కరోనా అలర్ట్



సెంటర్ స్ప్రెడ్‌లో..

- కలవరపెడుతున్న జేఎన్-1 వేరియంట్
- కరోనాపై అప్రమత్తమైన సంగారెడ్డి జిల్లా యంత్రాంగం
- ర్యాపిడ్, ఆర్‌టీపీసీఆర్ పరీక్షలు ప్రారంభం
- రెండు యాక్టివ్ కేసులు నమోదు
- ఇద్దరికీ హోంక్వారంటైన్‌లో కొనసాగుతున్న చికిత్స
- ఆందోళన చెందవద్దంటున్న వైద్యాధికారులు
- ప్రతిఒక్కరూ కొవిడ్ నిబంధనలు పాటించాలని సూచన

**కరోనా మళ్లీ కలవరం సృష్టిస్తున్నది.** కొత్తగా పుట్టుకొచ్చిన జేఎన్-1 వేరియంట్ కలవరపెడుతున్నది. సంగారెడ్డి జిల్లాలో తాజాగా రెండు పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. వారిని హోంక్వారంటైన్‌లో ఉంచి చికిత్స చేస్తున్నారు. వైరస్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వైద్యారోగ్యశాఖ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ దవాఖానలో వ్యాధి నిర్ధారణ కిట్లు, కేసుల సంఖ్య పెరిగితే చికిత్సలు అందజేసేందుకు ప్రత్యేకంగా వార్డును సిద్ధం చేశారు. వైద్యారోగ్యశాఖ పరిధిలోని పీహెచ్‌సీల్లో 1064 ఆక్సిజన్ బెడ్లను సిద్ధంగా ఉంచారు. ఈ వైరస్‌తో ప్రజలకు ముప్పు లేకపోయినా ప్రమాదం ఉన్నదని, అప్రమత్తంగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. బయటకు వెళ్తే మాస్కులు తప్పకుండా ధరించాలని సూచిస్తున్నారు. *-సంగారెడ్డి డిసెంబర్ 26 (నమస్తే తెలంగాణ)*



దత్తగిరి ఆశ్రమంలో జ్యోతిర్లింగాలకు ప్రత్యేక పూజలు చేసి దర్శించుకుంటున్న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహ

# దత్తాత్రేయ కృపతో రాష్ట్రం అభివృద్ధి సాధించాలి

- వైద్యారోగ్య, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర రాజానర్సింహ
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వైభవంగా దత్త జయంతి వేడుకలు
- బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి
- లోక కల్యాణం కోసం మూడురోజులుగా ఆశ్రమంలో జ్యోతిర్లింగాల అభిషేకం, పూర్ణాహుతి, దత్త చండీ హోమం

**ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మంగళవారం దత్త జయంతి** వేడుకలను వైభవంగా నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమంలో నిర్వహించిన వేడుకల్లో వైద్యారోగ్య, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర రాజానర్సింహ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దత్తాత్రేయ కృపతో అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి సాధించాలన్నారు. దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతులు అవధూతగిరి మహరాజ్, డాక్టర్ సిద్ధేశ్వరస్వామీజీల ఆధ్వర్యంలో ఆశ్రమంలో మూడురోజులుగా జ్యోతిర్లింగాల అభిషేకం, పూర్ణాహుతి, దత్త చండీ హోమం నిర్వహించారు.

*-ఝరాసంగం, డిసెంబర్ 26*

8

# గ్రామాల్లో రేపటి నుంచి ప్రజాపాలన

- మెదక్, సిద్దిపేట జిల్లాల్లో అధికారులకు శిక్షణ
- సిద్దిపేటలో కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, మెదక్‌లో అదనపు కలెక్టర్ రమేశ్ హాజరు

- జనవరి 6 వరకు గ్రామ, వార్డు సభలను కట్టుదిట్టంగా నిర్వహించాలి
- ప్రతిరోజూ రెండు షిఫ్టుల్లో గ్రామసభలు
- ప్రతి మండలంలో ప్రత్యేక బృందాల ఏర్పాటు
- మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు దరఖాస్తుల స్వీకరణ

8



సిద్దిపేటలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

- పురుగుల మందుల్లో రకాలను గుర్తించి తెగులుకు అనుగుణంగా వాడుకోవాలి
- పిచికారీ చేసే సమయంలో అత్యంత జాగ్రత్తలు అవసరం
- వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు తప్పనిసరి



# రైతన్నా.. జర భద్రం

ఇబ్బడి ముబ్బడిగా పురుగుల మందు వాడితే ఎన్నో అనర్థాలు

సెంటర్ స్ప్రెడ్‌లో..